ఇందిరమ్మకాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

నాణ్యమైన విద్యనందించండి

- మెరుగైన వసతులు కల్పించండి
- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల తనిఖీ

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 17: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ.. మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ కళాశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. మెనూ పరిశీలించి, కిచెన్‌లో సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. తర్వాత తరగతి గదుల్లోకి వెళ్లి ఫ్యాన్లు, విద్యుద్దీపాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా ఆయా సబ్జెక్టుల్లో రాణించేలా చూడాలని అధ్యాపకులను ఆదేశించారు. టాయిలెట్స్, నల్లాలు, సీపేజ్ సమస్యల గురించి ప్రిన్సిపాల్ పద్మ వివరించారు. ఆయన వెంట డీఈవో రమేశ్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

ఐపీఎస్‌గా రాంరెడ్డి ఎంపికకు ఆమోదం

- గెజిట్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

రాంరెడ్డి

వీర్నపల్లి, ఆగస్టు17: తెలంగాణ రాష్ట్ర సర్వీస్‌కు చెందిన ఎనిమిది మంది పోలీస్ అధికారులకు ఐపీఎస్ హోదా కల్పిస్తూ ఈ నెల 14న కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 సంవత్సరానికి సంబంధించి గత నెల 23న ఎంపిక కమిటీ చేసిన సిఫారసులను యూపీఎస్సీ ఆమోదించిందని కేంద్ర హోంశాఖ తెలిపింది. వీరిలో ఆరుగురికి మాత్రమే తెలంగాణ కేడర్ ఐపీఎస్‌లుగా అమోదిస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం గెజిట్ జారీ చేసింది. ఈ అధికారుల జాబితాలో హైదరాబాద్‌లో సీఎంఎస్ ఎస్పీగా పని చేస్తున్న వీర్నపల్లి మండలం గర్జన పల్లికి చెందిన భూక్యా రాంరెడ్డి ఉన్నారు. 35 ఏండ్ల నుంచి పోలీస్‌శాఖలో సేవలందిస్తున్న రాంరెడ్డి ఐపీఎస్‌గా పదోన్నతి పొందడం, తెలంగాణ కేడర్‌కు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

అభివృద్ధిలో పోటీపడండి

గంభీరావుపేట, ఆగస్టు 17: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడంకాదు.. ధైర్యముంటే అభివృద్ధిలో పోటీపడాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. దేశం గర్గించదగిన నాయకుడైన కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సిగ్గుచేటన్నారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దినందుకు ఇలా చేస్తున్నారా అని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో బీఆర్ఎస్‌తో పోటీపడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, కమ్మరి రాజారాం, పెద్దవేని వెంకటియాదవ్, గంధ్యాడపు రాజు, చేరాల వెంకటస్వామిగౌడ్, రత్నాకర్, ఎగదండి స్వామి, శేఖర్‌గౌడ్, లింగంయాదవ్, వహీద్, చెవుల మల్లేశం, అభిలాష్, మహేశ్, మీను, సందీప్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

బోయినపల్లి, ఆగస్టు 17: సైబర్ నేరాలపై యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ కోరారు. శనివారం రాత్రి బోయినపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామస్తులతో సైబర్ నేరాలపై సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ ఫోన్లు, కంప్యూటర్ నుంచి వచ్చే ఫేక్‌కాల్స్‌కు, లింక్‌లు ఓపెన్ చేయవద్దని, ఓటీపీ ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కి గానే 100కి గానీ కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఇక్కడ ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్ముబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

LAND FOR SALE

★6.5 Acres Agriculture Land for Sale at Uddemarri (V), Mudichintalapalli (M), Medchal-Malkajgiri Dist., 9 Kms. from Shamirpet to Keesara Main Rd., Clear Title, Brokers excuse. Ph: 9542421000, 9848016513.
NT-326630

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సహకార సంఘాల బలోపేతానికి కృషి

- ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్
- వట్టెంలలో గోదాం నిర్మాణానికి భూమిపూజ

వేములవాడ రూరల్: వట్టెంలలో గోదాంల నిర్మాణానికి కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, ఆగస్టు17: సహకార సంఘాల బలోపేతానికి కృషి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం గోదాం నిర్మాణానికి కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. వాణిజ్య బ్యాంకులకు పోటీగా సహకార బ్యాంకుల పని చేస్తున్నాయని తెలిపారు. అనంతరం కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ, రూ 23.35లక్షలతో గోదాముల నిర్మాణం చేపట్టి, రైతులకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇక్కడ వేములవాడ పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ తూం కాంతారావు, డైరెక్టర్లు దొంతగోని రాజయ్య, రాజు, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగు వెంకటేశ్‌గౌడ్, మల్లేశం, పొన్నం సత్తయ్య, పరశురాములు, జైపాల్ రెడ్డి, కరుణాకర్, సంఘస్వామి, రొండి రాజు, తిరుపతి, నరసింహరెడ్డి, తదితరులు ఉన్నారు.

కులసంఘ భవనాలు ఆత్మగౌరవానికి ప్రతీక

వేములవాడ, ఆగస్టు 17: కుల సంఘ భవనాలు ఆత్మగౌరవ ప్రతీకగా నిలుస్తాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు లక్ష్మీపురంలో ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించనున్న పలు కుల సంఘ భవనాలకు మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవితో కలిసి భూమిపూజ చేశారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, రాకేశ్, మధు, శ్రీనివాస్ ఉన్నారు.

సామాజిక స్పృహ కలిగి ఉండాలి

తెలంగాణ చౌక్, ఆగస్టు 17: ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి హాజరై, మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణలతోపాటు సామాజిక కార్యక్రమాలను జిల్లా పోలీస్ యం త్రాంగం నిర్వహించడం అభినందనీయమన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వీర్నపల్లి, రుద్రంగి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన 72మంది యువతీ యువకులకు లైసెన్స్‌లు అందించినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, లైసెన్స్ మేళా కార్యక్రమంలో భాగంగా ఐడీటీఆర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్‌శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా అర్హులైన యువతకు మేళా ద్వారా లైసెన్స్‌లు అందించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, డీటీవో లక్ష్మణ్, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ తీస్తున్న యువకులు

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న ప్రైవేట్ దవాఖానల సిబ్బంది

రుద్రంగి: మండల కేంద్రంలో మానవహారం నిర్వహించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

వేములవాడ/సిరిసిల్ల టౌన్/రుద్రంగి/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట, ఆగస్టు 17: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిని హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని శనివారం జిల్లా వ్యాప్తంగా వైద్యులు, సిబ్బంది డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థి హత్యను నిరసిస్తూ జిల్లాలో వైద్యులు ఓపీ సేవలను నిలిపివేశారు. నిందితులను కఠినంగా శిక్షించి ఐఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ చీకోటి సంతోష్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎస్పీ కార్యాలయం వరకు ప్రైవేట్ దవాఖానల స్టాఫ్ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రుద్రంగి మండల కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఇందిరాచౌక్‌లో మానవహారం నిర్వహించారు. వైద్య విద్యార్థిని ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కరీంనగర్-కామారెడ్డి ప్రధాన రహదారిలో పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండు వరకు బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు, యువకులు కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత దారుణమని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

'పోలీస్ మీ కోసం'

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 17: అక్కపల్లిలో సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచితులు గ్రామాల్లోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మత్తు పదార్థాల వినియోగంతో జరిగే నష్టాలపై వివరించారు. ఇక్కడ ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.

గంజాయి విక్రేతలపై కేసు

తెలంగాణ చౌక్, ఆగస్టు 17: గంజాయితో పట్టుబడిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ కృష్ణ శనివారం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణం సుందరయ్యనగర్‌కు చెందిన ఒల్లెపు వంశీ, భీంరాజ్ జల్సాలకు అలవాటుపడి గంజాయి విక్రయిస్తూ, సేవిస్తున్నారు. పట్టణంలోని విద్యానగర్‌లో అక్షయ్ దగ్గర గంజాయి విక్రయిస్తుండగా వంశీ, భీంరాజ్‌ను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపా రు. కాగా, అక్షయ్ పరారీలో ఉన్నట్టు సీఐ వెల్లడించారు.

వైద్య పరీక్షలు

వేములవాడ, ఆగస్టు 17: పట్టణంలోని బోయినపల్లి బాలుర గురుకుల పాఠశాలలో శనివారం జిల్లా వైద్యాధికారి వసంతరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 450మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. స్వల్పంగా జ్వరాలు ఉన్నవారికి మందులు అందజేశారు. ఇక్కడ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ పెంచలయ్య, వైద్యాధికారులు దివ్యశ్ర, రమణ, ఆర్‌బీఎస్‌కే వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 17: బొప్పాపూర్ జీపీ ఆవరణలో భవన నిర్మా ణ కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. శనివారం సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో 52 రకాల పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

మహిళ మృతితో విషాదం

కోనరావుపేట, ఆగస్టు 17: మామిడిపల్లికి చెందిన బడుగు ఇందిరా(43) వ్యవసాయ కూలీ పని చేసేది. వారం నుంచి జ్వరంతో బాధపడుతున్నది. చేతిలో డబ్బులు లేక దవాఖానకు వెళ్లలేక, ఇంటి వద్దనే చికిత్స చేయించుకున్నది. జ్వ రం తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు వేములవాడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌కు తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఇందిరా డెంగ్యూతో మృతిచెందినట్లు సోషల్ మీడియాలక్ష వైరల్ కావడంతో సీహెచ్‌వో కృష్ణమూర్తి, సూపర్‌వైజర్ రషీద్ గ్రామానికి చేరుకుని ఇందిరా ఇంటి పరిసరాలతోపాటు ఆమె దవాఖాన రిపోర్టులను పరిశీలించారు.

రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, ఆగస్టు 17: శ్రావణం సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం శనివారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు కోడెమొక్కు చెల్లించుకుని, స్వామి వారిని దర్శించుకున్నారు.

ఘనంగా చండీయాగం

చండీయాగంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ దంపతులు చండీయాగాన్ని పరిశీలిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 17: సిరిసిల్లలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో మహా చండీయాగం మూడో రోజు ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు సిరిసిల్లకు కేటీఆర్, బండి సంజయ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆదివారం జిల్లా కేంద్రానికి రానున్నారు. మధ్యాహ్నం 1.30గంటలకు పట్టణంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో జరిగే శ్రీ చండీ మహాయాగం పూజా కార్యక్రమంలో పాల్గొంటారని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి తెలిపారు. అనంతరం సిరిసిల్లలోపలు వివాహ వేడుకలకు హాజరవుతారని తెపారు. అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో పర్యటించనున్నారు. సిరిసిల్లలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ మహాచండీ యాగం కార్యక్రమంలో మధ్యాహ్నం 1.30గంటలకు హాజరవుతారని బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ తెలిపారు.

ఓటరు జాబితాలో నమోదు చేయాలి

కలెక్టరేట్, ఆగస్టు 17: 1జనవరి 2025లోగా 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సీ సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీఈవో కార్యాలయం నుంచి అదనపు సీఈవో లోకేశ్‌కుమార్‌తో కలిసి ఓటరు జాబితా సవరణ-2025పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 28వరకు ప్రీ రివిజన్ నిర్వహించి, అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28 వరకు సదరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. డిసెంబర్ 24లోగా అభ్యంతరాలు, ఓటర్ క్లెయిమ్స్‌ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025లోగా తుది ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 18 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధ్రువీకరణ చేపట్టాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఇంటింటి సర్వే చేపట్టి, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల నిరసన

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 17: తంగళ్లపల్లి మండలం మండెపల్లిలోని మోడల్‌స్కూల్‌లో శనివారం టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. బదిలీలు లేక 11ఏండ్లుగా పాఠశాలలోనే పని చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు సైతం మంజూరు చేయాలని భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు చం ద్రశేఖర్, బాలరాజు, అంజయ్య, శోభారాణి, రేణుక, జ్యోతి, సరిత, ప్రభాకర్, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

వీర్నపల్లి, ఆగస్టు17: గర్జనపల్లికి చెందిన ఈసంపల్లి కిష్టవ్వకు దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి సాయం అందించారు. కిష్టవ్వ కొడుకు అశోక్, భర్త మల్లయ్య మృతి చెందగా, ఒంటరిగా ఉంటున్నది. కుటుంబ పోషణ భారమై, ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సేనాపతి కిష్టవ్వకు నిత్యావసర సరుకులు అందించారు. ఇక్కడ నేతలు గొర్రె రంజిత్, గజ్జెల ప్రశాంత్, రాకేశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

వేములవాడ రూరల్, ఆగస్టు 17: స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన వేములవాడలో మాట్లాడారు. ఇక్కడ లిక్కిడి రమేశ్, పార్వతి మహేశ్, ఇరులపల్లి హరీశ్, అరుణ్, బాపురెడ్డి, మధు, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

గంభీరావుపేట, ఆగస్టు 17: మల్లారెడ్డిపేటకు చెందిన కందుకుల నవీన్ రోడ్డు ప్రమాదానికి గురై దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. నవీన్ స్నేహితులు (2012-13లో ఎస్సెస్సీ బ్యాచ్) శనివారం ₹36,500 అందించారు.

పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నిక

వీర్నపల్లి, ఆగస్టు17: గర్జనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి కమిటీని శనివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బుచ్చగారి రాకేశ్‌గౌడ్, వైస్ చైర్మన్‌గా కేలోత్ తిరుపతి, కోశాధికారిగా గజ్జెల ప్రశాంత్, సభ్యులుగా రవి, ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాకేశ్ మాట్లాడుతూ, పాఠల పూర్వ విద్యార్థిగా, సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

కరెంట్‌షాక్‌తో రైతు మృతి

ఇల్లంతకుంట, ఆగస్టు 17: కరెంట్‌షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన శనివారం రేపాక గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్ఐ కదిరె శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. రేపాక గ్రామానికి చెందిన మొగిలోజు రంగయ్య(70) రోజువారీ మాదిరిగానే శనివారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్ కాలుకు తగలడంతో దానికి కరెంట్ ప్రసారం అయి షాక్ కొట్టింది. దీంతో రంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. రంగయ్య భార్య సత్తవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

తూతూ మంత్రంగానే రుణమాఫీ

సమావేశంలో మాట్లాడుతున్న బుర్ర సూర్యాగౌడ్, నాయకులు

ఇల్లంతకుంట, ఆగస్టు 17: తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకోవడం సరికాదని.. ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ రుణాలు మాఫీ చేయాలని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బుర్ర సూర్యాగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.41వేల కోట్ల రుణమాఫీకి గానూ కేవలం రూ.17వేల కోట్ల రుణాలను మాత్రమే ప్రభుత్వం మాఫీ చేసిందని విమర్శించారు. వెంటనే అర్హులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శి రడం ప్రవీణ్, నాయకులు గజగోని కిషన్, రాములు యాదవ్, మహేశ్, యాదవ్, ప్రకాశ్, తదితరులు ఉన్నారు.

పోడు పట్టాలపై ప్రత్యేక కార్యాచరణ

వీసీకి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్

కలెక్టరేట్, ఆగస్టు 17: అర్హులైన రైతులకు పోడు పటాలు అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని.. పోడు పట్టాల దరఖాస్తుల స్థితిగతులపై నివేదిక అందజేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి మంత్రి సీతక్కతో కలిసి పోడు భూములపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్‌వోఎఫ్ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడు, ఇప్పటి వరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సా